క్లుప్తంగా

పల్స్ పోలియోను విజయవంతంగా నిర్వహించాలి



మాచర్ల: పట్టణంలో ఈనెల 3వ తేదీన కమ్యూనిటీ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పలు ప్రాంతాలలో జరిగే పల్స్ పోలియోను విజయవంతం చేయాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె.శివలీల కోరారు. గురువారం పట్టణంలో జరిగిన పల్స్ పోలియో అవగాహన కార్యక్రమంలో డాక్టర్ శివలీల, జాన్‌వెస్లీ, ప్రవీణ్‌లు మాట్లాడారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ మెప్మా ప్రాజెక్టు అధికారితో కలిసి పల్స్ పోలియో పోస్టర్లను ఆవిష్కరించారు.

దాచేపల్లి : పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని పీహెచ్‌సీ డాక్టర్ అమూల్య అన్నారు. ఈ నెల 3వ తేదీన జరిగే పల్స్ పోలియోపై స్థానిక పీహెచ్‌సీలో ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అమూల్య మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయాలని, పోలియో కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించాలని చెప్పారు. ఆరోగ్య విస్తరణ అధికారి పట్టాభి మాట్లాడుతూ ఈ నెల 3న పోలియో చుక్కలు కార్యక్రమం నిర్వహించి 4, 5 తేదీల్లో ఇంటింటిని సందర్శించి మిగిలిన చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలన్నారు. డాక్టర్లు పి.సుచరిత, సహినా సుల్తానా, మధు, సీహెచ్‌వో కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

నేడు పింఛన్‌ల పంపిణీ

మాచర్ల: మాచర్ల పట్టణంతోపాటు ఆయా మండలాల్లో సామాజిక భద్రతా పింఛన్ పంపిణీ కార్యక్రమం సంబంధిత వలంటీర్లు శుక్రవారం తెల్లవారుజాము నుంచి చేపట్టనున్నారు. ఇప్పటికే వలంటీర్లకు పింఛన్ పంపిణీకి సంబంధించి నగదు ప్రభుత్వం అందజేసింది. తెల్లవారుజాము నుంచి ఈనెల 5వ తేదీ వరకు పింఛన్ పంపిణీ కార్యక్రమం కొనసాగించనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో స్వామి వార్ల కల్యాణ మహోత్సవం



మిట్టగుడిపాడు(రెంటచింతల): మండలంలోని మిట్టగుడిపాడు గ్రామ తిరునాళ్ల సందర్భంగా శివాలయంలో శివపార్వతుల కల్యాణమహోత్సవం, వేణుగోపాల స్వామి ఆలయంలో రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామివారి 19వ వార్షిక శాంతి కల్యాణ వేడుకలు, గురువారం భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఆలయాల ప్రధాన అర్చకులు నాగేశ్వరశర్మ, రమణాచార్యులు నేతృత్వంలో పలువురు వేదపండితులు వేకువ జాము నుంచి ఆయా ఆలయాలలో పలు పూజా కార్యక్రమాలు, అభిషేకాలు చేశారు. వేణుగోపాలస్వామి ఆలయంలో హోమాలు, పంచామృతాభిషేకం, శాంతి కల్యాణం నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. శివాలయంలో పలువురు దంపతులు స్వామివార్లకు కల్యాణం జరిపించారు. స్వామి వార్ల కల్యాణ మహోత్సవంలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈవో నెమలి రెడ్డి, ఆలయాల కమిటీ చైర్మన్లు, సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపడతాం

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



గురజాల : వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మాడుగుల సమీపంలోని బుగ్గవాగు రిజర్వాయర్‌ను గురువారం పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్‌రెడ్డితో కలసి ఆయన పరిశీలించి మాట్లాడుతూ నీటి ఎద్దడి తలెత్తిన ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని అందించడం జరుగుతుందన్నారు. అధికారుల దృష్టికి వచ్చిన సమస్యలను సైతం సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. గురజాలలోని దూబచెరువు, దాచేపల్లిలోని మంచినీటి చెరువు, పిడుగురాళ్లలోని మంచినీటి చెరువులు నింపే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. బుగ్గవాగు రిజర్వాయర్ స్టోరేజీ శాతం పెంచే విధంగా ప్రణాళికలు రూపొందించమన్నారు.

దూబచెరువును ఇంకా అభివృద్ధి చేస్తాం..

గురజాలలోని వందల ఏళ్ల నాటి చరిత్ర కలిగిన దూబచెరువును ఇంకా అభివృద్ధి చేసే విధంగా చర్యలు చేపడతామన్నారు. దూబచెరువులో ఇప్పటికే వాకింగ్ ట్రాక్, జిమ్ సెంటర్, పిల్లల పార్కు ఏర్పాటు చేయడం జరిగిందని, బోటు షికారు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు వెంకటేశ్వర్లు, ఎంపీపీ నారాయణమ్మబుజ్జి, నగర పంచాయతీ చైర్ పర్సన్ పవన్మయి వీరారెడ్డి, వైస్ చైర్మన్‌లు బడేజానీ, కన్యాకుమారిప్రసాద్, నాగులుమీరా, అమారారెడ్డి, సతీష్, రమణ, తదితరులున్నారు.

లైమ్‌సిటీలో లైమ్‌లైట్



పిడుగురాళ్ల పట్టణంలోని నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ భవనం



నూతనంగా నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రం



నాడు-నేడుతో రూపురేఖలు మారిన మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

పిడుగురాళ్ల లైమ్‌సిటీగా ప్రసిద్ధి. దీనిని లైమ్‌సిటీ ఆఫ్ ఇండియాగా పిలుస్తారు. ఇక్కడ సున్నపు రాయి (లైమ్ స్టోన్) గనులు, సున్నపు బట్టీల పరిశ్రమలు ఉండడంతో దీనికి లైమ్ సిటీగా పేరు వచ్చింది. ఇక్కడ నుంచి రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు, దేశంలోని ఇతర రాష్ట్రాలకు సున్నం ఎగుమతి చేస్తారు. ఈ పరిశ్రమ ఇక్కడ నిరంతరం కొనసాగుతూ ఎందరికో ఉపాధి కల్పిస్తుంది. అలాంటి ఈ పట్టణంలో గత టీడీపీ ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోలేదు.

- అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు
- సుమారు రూ.850.34 కోట్లతో అభివృద్ధి, సంక్షేమం



పిడుగురాళ్ల: వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి లైమ్‌సిటీగా పిలవబడే పిడుగురాళ్ల పట్టణంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయి. గత టీడీపీ ప్రభుత్వంలో పట్టణ ప్రజలకు కనీసం గుక్కెడు తాగు నీరు కూడా అందించలేక పోయారు. ఒక్క ఇంటి పట్టా ఇవ్వలేదు, కనీసం ఒక్క హాస్పిటల్ కుడా నిర్మించ లేకపోయారు. 2019లో ఏర్పడిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో భారీ మెజార్టీతో గెలుపొందిన ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి వెనకబడిన పల్నాడు ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో గురజాల నియోజకవర్గంలోనే పెద్ద పట్టణం అయిన పిడుగురాళ్లలో ప్రత్యేకంగా నిధులు తెచ్చి భారీ స్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టారు. మొత్తం లక్ష జనాభా ఉన్న పిడుగురాళ్లలో 54,163 మంది ఓటర్లున్నారు.

ప్రతి గడపకూ సంక్షేమం..

పట్టణంలోని 33 వార్డుల్లోని 17 సచివాలయాల పరిధిలో పలు సంక్షేమ పథకాల ద్వారా రూ.330.22 కోట్లు ప్రజలకు అందజేశారు. రూ.106.98 కోట్ల విలువ చేసే భూమిని 7,132 మందికి ఇళ్ల పట్టాల ద్వారా అందించారు.

అభివృద్ధి ఇలా..

- రూ.9.88 కోట్లతో నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి.
- రూ.22.3 కోట్లతో 10,724 తాగు నీటి కనెక్షన్లు అందించారు.
- రూ.110.96 కోట్లతో సీసీ రోడ్లు, సైడ్ కాల్వలు, బ్రిడ్జిల నిర్మాణం.
- రూ.172 కోట్లతో 3 అర్బన్ హెల్త్ సెంటర్స్ నిర్మాణం.
- రూ.2 కోట్లతో నూతన మున్సిపల్ కార్యాలయం నిర్మాణం.
- రూ.11 కోట్లతో చెరువు అభివృద్ధి.
- రూ.82 కోట్లు, పిడుగురాళ్ల బైపాస్ రోడ్డు నిర్మాణానికి
- రూ.3 కోట్లతో పిడుగురాళ్ల పట్టణంలో అబ్దుల్ కలాం ఆటోనగర్ నిర్మాణం.

మొత్తం అభివృద్ధి, సంక్షేమం ద్వారా రూ.850.34 కోట్లు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి కృషితో లైమ్‌సిటీకి అందించడం జరిగింది.



నిర్మాణం పూర్తయిన బైపాస్ రోడ్డు



త్రీఫేజ్ కరెంటు కోసం నిర్మించిన 220/132/33 కేవీ విద్యుత్ ఉపకేంద్రం



నూతనంగా నిర్మించిన మున్సిపల్ కార్యాలయం

పిడుగురాళ్ల పట్టణ అభివృద్ధికి ఎమ్మెల్యే కాసు కృషి..



పట్టణ అభివృద్ధికి నిధులు సరిపోకపోతే ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ప్రత్యేక నిధులు తెచ్చి అభివృద్ధి పథంలో నడిపించారు. ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాం. చెరువును అభివృద్ధి చేశాం. రోడ్ల నిర్మాణం చేపట్టాం. ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ పట్టణాన్ని అభివృద్ధి చేశాం.

–కొత్త వెంకట సుబ్బారావు, మున్సిపల్ చైర్మన్ పిడుగురాళ్ల

జగనన్న ప్రభుత్వంలో నాకు ఇంటి స్థలం వచ్చింది..



జగనన్న ప్రభుత్వంలో నాకు ఇంటి స్థలం వచ్చింది. వలంటీర్లు సర్వే నిర్వహించి నాకు స్థలం లేదు అని వారే గుర్తించి పిడుగురాళ్ల పట్టణ సమీపంలోని ఆర్యకాలనీలో ఇంటి స్థలం కేటాయించి పట్టా ఇచ్చారు. అలాగే ఇంటిని కూడా నిర్మిస్తున్నారు. మేము మళ్లీ జగనన్న ప్రభుత్వమే తెచ్చుకుంటాం.

–మెజాల సుజాత, పిడుగురాళ్ల

వైఎస్సార్‌సీపీలోనే ఎస్సీలకు సముచిత స్థానం

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



ఎమ్మెల్యే కాసు ఆధ్వర్యంలో పార్టీలో చేరిన కుటుంబాలు

పిడుగురాళ్ల: వైఎస్సార్‌సీపీలోనే ఎస్సీలకు సముచిత స్థానం కల్పించడం జరిగిందని, వారిని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడం జరుగుతుందని గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం పట్టణ 7, 11 వార్డులకు చెందిన టీడీపీ ఎస్సీ నాయకులు సుమారు 50 కుటుంబాలకు చెందిన వారు వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు చల్లగుండ్ల సంతోషరావు, మార్కెట్ యార్డు డైరెక్టర్ చల్లగుండ్ల స్వామిల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కాసు కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై, గురజాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధిని చూసి వైఎస్సార్‌సీపీలో చేరామని వారు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్సీలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలిపారు. ఇప్పటికే కొమ్ము ముక్కంటికి మున్సిపల్ వైస్ చైర్మన్, గురజాల మార్కెట్ యార్డుకు ఆంధ్రయ్యకు అవకాశం ఇచ్చామన్నారు. పిడుగురాళ్ల మార్కెట్ యార్డు డైరెక్టర్లుగా ఇద్దరు ఎస్సీలకు ఇచ్చామన్నారు. పార్టీలో చేరిన వారిలో చల్లగుండ్ల దానయ్య, రత్తయ్య, రామయ్య, శ్రీను, గన్నెపోగుల రవికుమార్, జి.జేమ్స్, చింతలపూడి సత్యం, బంకా ఆశీర్వదం, నకరెకంటి మోషే, కోటా స్వామి, ధనుష్ కుమార్, గాలి నందు, ఇసుకల లక్ష్మణరావు, కత్తుల శుభాష్, చినఅంగులూరి అప్పారావు తదితరులున్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ముక్కంటి, ఎస్సీ సెల్ పట్టణ కన్వీనర్ మాణిక్యరావు, మార్కెట్ యార్డు చైర్మన్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ ఆనందరావు, పట్టణ యూత్ కన్వీనర్ సుధీర్, నాయకులు పవన్‌రెడ్డి, మరియదాసు, శ్రీను, లక్ష్మయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

గురజాల : గురజాల లక్ష్మీటాకీసు సెంటర్‌కు చెందిన పలు కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరాయి. స్థానిక ఆర్‌అండ్‌బీ బంగ్లాలో గురువారం సాయంత్రం ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమం, చేస్తున్న అభివృద్ధికి మెచ్చి పార్టీ మారినట్లు ఎమ్మెల్యే తెలిపారు. సుమారు 30 కుటుంబాలు పార్టీలో చేరాయి. నగర పంచాయతీ చైర్ పర్సన్ పవన్మయి వీరారెడ్డి, కాశీబాబు, యశోద దుర్గా, డీజే నారాయణ ఉన్నారు.

చెన్నకేశవస్వామి ఆలయంలో రేకుల షెడ్డు నిర్మాణం



మాచర్ల: పల్నాడు ప్రాంతంలో చరిత్రాత్మకమైన శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి దేవాలయంలో గురువారం ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి రూ.9 లక్షల వ్యయంతో నిర్మించే నూతన రేకుల షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఒక్కరి మనోభావాలకు అనుగుణంగా ప్రభుత్వం నిధులు కేటాయించి పనులు చేస్తుందన్నారు. అందులో భాగంగా త్వరలో జరిగే చెన్నకేశవ స్వామి ఉత్సవాలను పురస్కరించుకొని రాబోయే భక్తులు ఇబ్బందులు ఎదుర్కోకుండా రేకుల షెడ్డు ఏర్పాటు చర్యలలో భాగంగానే నిధులు కేటాయించి, పనులు చేపట్టటం జరిగిందన్నారు. రేకుల షెడ్డు నిర్మాణానికి సహకరించిన కొత్తా శ్రీనివాసరావు, వెంకట సుబ్బారావు, మువ్వా ప్రకాష్, ట్రస్ట్‌బోర్డు చైర్మన్ గోపవరపు నాగేశ్వరరావు, కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈవో సాంబయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, కౌన్సిలర్ దస్తగిరి, మద్దిశెట్టి శ్రీను, పలు వ్యాపార సంస్థల నేతలు, భక్తులు పాల్గొన్నారు. భక్తులు సహకరించి నిర్మాణ పనులు వేగవంతం చేసేందుకు సహాయ సహకారాలు అందించాలని ట్రస్ట్‌బోర్డు చైర్మన్ గోపవరపు నాగేశ్వరరావు కోరారు.

గ్రామాల అభివృద్ధికి వైఎస్సార్‌సీపీ ప్రత్యేక కృషి



గ్రామ సర్పంచ్ ప్రమాణస్వీకార సభలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ పీఆర్కే

మాచర్లరూరల్: గ్రామ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధిలో ప్రత్యేక చొరవ చూపించాలని ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కోరారు. గురువారం మండలంలోని రాయవరం గ్రామ నూతన ఇన్‌చార్జి సర్పంచ్ ప్రమాణ స్వీకార సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గ్రామాల అభివృద్ధిలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని, ప్రజల వద్దకే అధికారులను తీసుకొచ్చేందుకు సచివాలయాలు, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు వంటివి ఏర్పాటు చేసి ప్రభుత్వ సేవలను నేరుగా అందిస్తున్న ఘనత ఆయనదేనన్నారు. గ్రామాభివృద్ధి కోసం 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయటమే కాకుండా మండల గ్రాంటును కూడా అందించి గ్రామాల అభివృద్ధిలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారన్నారు. నూతన సర్పంచ్‌గా ఎంపికైన నాగెండ్ల కుమారిరామ్మోహన్‌ను దుశ్శాలువతో అభినందించారు. మండల పార్టీ సీనియర్ నాయకులు బూడిద శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మండ్లి పెదమల్లుస్వామి, వైఎస్సార్‌సీపీ నాయకులు చిలమకూరి వెంకటేశ్వరరెడ్డి, పి.సుందరలీల, మట్టా వెంకటేశ్వర్లు, నాగెండ్ల శ్రీనివాసరావు, లక్ష్మారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అప్పిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

3న ఉచిత కంటి వైద్య శిబిరం

దాచేపల్లి : నారాయణపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ నెల 3న ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ది మదర్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు నాగెండ్ల సుమతీరత్నం గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ, ది మదర్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. పూర్తి వివరాలకు 9966045613 నెంబర్‌ని సంప్రదించాలని ఆయన కోరారు.

రెంటచింతలలో దొంగల హల్‌చల్

రెంటచింతల: మండల కేంద్రం రెంటచింతలలో గురువారం తెల్లవారుజామున ఇద్దరు దొంగలు హల్‌చల్ చేశారు. సీసీ కెమెరాలో రికార్డు అయిన దాని ప్రకారం గ్రామంలోని బ్రహ్మయ్య బావి సెంటర్‌లో తెల్లవారుజామున 2.30 గంటల సమయంలో మెడికల్ షాపు, దాని ఎదురుగా ఉన్న స్టీలు సామాను షాపుల తాళాలు గడ్డపారతో పగులగొట్టారు. స్టీల్‌సామాను షాపులో రైస్‌కుక్కర్ అపహరించి, మెడికల్ షాపులో నగదు దొరకకపోవడంతో ఆలయాల సెంటర్‌కు వెళ్లారు. శివాలయం, పంచముఖ ఆంజనేయస్వామి ఆలయాలలో హుండీలను పగులగొట్టి నగదు చోరీకి పాల్పడ్డారు. రెండు హుండీలలో సుమారు రూ.35 వేల వరకు నగదు ఉంటుందని అర్చకులు తెలిపారు. స్థానిక రేగులమాణ్యం కాలనీలో కూడా చోరీకి యత్నించగా కాలనీవారు వెంబడించగా పాలువాయిజంక్షన్ వైపు పరారయ్యారు. ఆలయాలలో చోరీ జరిగినట్లు శివాలయం చైర్మన్ పల్లెర్ల లక్ష్మారెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ కె.వెంకట నారాయణరెడ్డి ఘటన స్థలాలకు చేరుకుని పరిశీలించి వివరాలను సేకరించారు. సీసీ ఫుటేజీను పరిశీలిస్తున్నట్లు దొంగలను త్వరలోనే పట్టుకుంటామని ఎస్‌ఐ తెలిపారు.

గ్రామాలలోనే అందుబాటులోకి అన్ని రకాల ప్రభుత్వ సేవలు

ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



సచివాలయ శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ పీఆర్కే

కారెంపూడి: ప్రతి పనికి మండల కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా గ్రామ సచివాలయంలో దరఖాస్తులు చేసుకుంటే మండల అధికారులు విచారణ చేసి సర్టిఫికెట్‌ను గ్రామ సచివాలయంలోనే పొందే విధంగా ప్రభుత్వం పరిపాలనను ప్రజల చెంతకు చేర్చిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని నరమాలపాడు గ్రామంలో రూ.45 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ఆయన గురువారం సాయంత్రం ప్రారంభించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులతో కలసి పూజా కార్యక్రమాలు నిర్వహించి గ్రామ సచివాలయంలోని వివిధ విభాగాలను లాంఛనంగా ప్రారంభించి, మాట్లాడుతూ గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాకారం చేశారన్నారు. గతంలో గ్రామాలలో పంచాయతీ కార్యాలయాలు కట్టించడమే గొప్పగా ఉండేదన్నారు. గ్రామ పాలనా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ గ్రామీణ ప్రజలకు అవసరమైన సేవలను ఎక్కడికక్కడ గ్రామాలలోనే అందే ఏర్పాటును సీఎం జగన్ చేశారన్నారు. రైతుల అవసరాలకు రైతు భరోసా కేంద్రాలు, ప్రజలకు వైద్య సేవలందించడానికి వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయనను గ్రామంలో పని చేస్తున్న వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. గ్రామ సర్పంచ్ బుర్రి రామగురవయ్య, ఎంపీటీసీ చేవూరి భవాని, ఎంపీపీ సావిత్రిఅల్లయ్య, జెడ్పీటీసీ షఫీ, ఎంపీడీవో జి.శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్‌లు సత్యనారాయణ, వెంకటేశ్వరరెడ్డి, ఉపసర్పంచ్ తిరుపతిరావు, అరుణకుమారి, మండల పార్టీ అధ్యక్షుడు సుబ్రమణ్యం, మండల యువజన విభాగం అధ్యక్షుడు చంద్రశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైద్యశాల నిర్మాణంతో పల్నాడు స్వరూపం మారుతుంది

- కామేపల్లి వైద్యశాలను పరిశీలించిన
- కలెక్టర్ శివశంకర్, ఎమ్మెల్యే కాసు



వైద్యశాలను పరిశీలిస్తున్న కలెక్టర్ శివశంకర్, ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల: వైద్యశాల నిర్మాణంతో వెనుకబడిన పల్నాడు ప్రాంతం స్వరూపం మారిందని పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ అన్నారు. పిడుగురాళ్ల మండలంలోని కామేపల్లి రెవెన్యూ శివారులో నిర్మించిన డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వైద్యశాలను గురువారం కలెక్టర్ శివశంకర్, ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డిలు వైద్యశాల నిర్మాణ పనులు, పూర్తయిన భవనాలను పరిశీలించారు. వాటి వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇక్కడి వాతావరణం చాలా బాగుందని అన్నారు. వైద్యశాలలో 100 పడకల బ్లాక్ పూర్తి అయిందని వచ్చే జూన్, జులైల్లో వైద్య సేవలు అందేలా ఎమ్మెల్యే కాసు ప్లాన్ చేయడం జరిగిందన్నారు. ఈ వైద్యశాల నిర్మాణానికి ఎంతో కృషి చేసిన ఎమ్మెల్యేను ప్రత్యేకంగా అభినందించారు. వచ్చే ఏడాదిలో మెడికల్ కాలేజి కూడా ప్రారంభించి అడ్మిషన్లు మొదలుపెడితే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2021లో వర్చువల్‌గా మెడికల్ కళాశాల, వైద్యశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ వైద్యశాలతో పిడుగురాళ్ల, దాచేపల్లి, మాచవరం, గురజాల, మాచర్ల, రాజుపాలెం, సత్తెనపల్లి, పెదకూరపాడు, క్రోసూరు, అచ్చంపేట, బెల్లంకొండతో పాటు నరసరావుపేట పార్లమెంటు పరిధిలోని పలు గ్రామాల ప్రజలకు ఉచితంగా మెరుగైన వైద్యంతో పాటు, వైద్య విద్య అందబోతుందన్నారు. ఆయన వెంట గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఎండీ గఫార్, ఎంపీపీ చల్లా పిచ్చిరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ ధనలక్ష్మీ, వైద్య సిబ్బంది, నిర్మాణ సంస్థ ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

భక్తులకు మెరుగైన సేవలు అందించాలి

ఎంపీపీ పాముల సంపూర్ణమ్మ



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సంపూర్ణమ్మ, ప్రజా ప్రజానిధులు, అధికారులు

సత్రశాల(రెంటచింతల): మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని ప్రముఖ శైవక్షేత్రం సత్రశాల గంగా భ్రమరాంబ సమేత మల్లిఖార్జునస్వామి వారిని దర్శించుకునే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన సేవలు అందించాలని ఎంపీపీ పాముల సంపూర్ణమ్మ కోరారు. గురువారం దేవస్థానం ప్రాంగణంలో ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అధికారులంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. వృద్ధులకు, నడవలేనివారికి ఆటోలను ఏర్పాటు చేయాలని, కృష్ణానదిలో స్నానాలు చేసేందుకు సౌకర్యాలను కల్పించాలన్నారు. వచ్చిన భక్తులందరికీ ప్రత్యక్షంగా దర్శించుకునే అవకాశం కల్పించాలని ఈవో నెమలిరెడ్డి కోరారు. మహాశివరాత్రి రోజున కార్యక్రమాల నేపథ్యంలో ప్రజాప్రతినిధులు, అధికారులు భక్తులకు అందుబాటులో ఉండాలన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చూడాలని సూచించారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని మెడికల్ ఆఫీసర్ నర్రా కృష్ణారెడ్డి తెలిపారు. 30 బస్సులను ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని అవసరమైతే అదనపు బస్సులను నడుపుతామని మాచర్ల ఆర్టీసీ డిపో మేనేజర్ పిచ్చయ్య తెలిపారు. పరాశక్తి సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఏపీ జెన్‌కో అధికారులు మహాశివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయడానికి సహకరించాలని దేవస్థానం చైర్మన్ బద్దూరి బ్రహ్మారెడ్డి కోరారు. ఎంపీడీవో శంకర్‌రావు, ఏపీ ట్రాన్స్‌కో ఏఈ మస్తాన్‌వలి, జెట్టిపాలెం సర్పంచ్ నాగమ్మ, ఎంపీటీసీ సీతమ్మ, ట్రస్ట్‌బోర్డు సభ్యులు, వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.

వెల్దుర్తి ఎంపీపీగా సంజీవరెడ్డి ప్రమాణస్వీకారం



ఎంపీపీగా అలుగుమల్లి సంజీవరెడ్డితో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఎంపీడీవో నరసింహులు

వెల్దుర్తి: వైఎస్సార్‌సీపీలో కష్టపడి పనిచేస్తే పదవులు వాటంతటవే వస్తాయని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షుడు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగిన మండల పరిషత్ అధ్యక్షుడి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గత స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా పెద్ద మనుషులు చేసుకున్న ఒప్పందం మేరకు ఇప్పటి వరకు ఎంపీపీగా బాధ్యతలు నిర్వహించిన చింతా శివరామయ్య దీర్ఘకాలిక సెలవు పెట్టారు. ఇప్పటి వరకు మండల పరిషత్ ఉపాధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు నిర్వహించిన సంజీవరెడ్డితో మండల పరిషత్ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయించారు. ఒప్పందాన్ని గౌరవించి దీర్ఘకాలిక సెలవుపై వెళ్లిన చింతా శివరామయ్యను అభినందించారు. నూతన ఎంపీపీగా బాధ్యతలు స్వీకరించిన సంజీవరెడ్డిని సత్కరించి అభినందించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం ప్రజల వద్దకు తీసుకెళ్లాలన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికలలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, జెడ్పీటీసీలు రూప్లీబాలునాయక్, పెద మల్లుస్వామి, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు శివారెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పాపిరెడ్డి, బూడిద శ్రీనివాసరావు, ఎంపీపీ పి.సంపూర్ణ, ఎంపీడీవో నరసింహులు, సూపరింటెండెంట్ ప్రసాద్, డీటీ రాజశేఖర్ నాయక్, పంచాయతీ రాజ్ డీఈ పాశం శ్రీనివాసరెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్‌లు చెన్నారెడ్డి, పుల్లారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల స్థాయి సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీబీ రోగులకు పౌష్టికాహారం అందజేత

పిడుగురాళ్ల: పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో గురువారం టీబీ రోగులకు పౌష్టికాహారాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ ముడేల వెంకటేశ్వరరెడ్డి హాజరై అందించారు. ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ వైద్యశాలలో పిడుగురాళ్ల, దాచేపల్లి, మాచవరం మండలాల్లోని టీబీ రోగులకు పౌష్టికాహారాన్ని పవర్ గ్రిడ్ సంస్థ వారి సహాయ సహకారాలతో అందించారు. వైద్యాధికారిణి డాక్టర్ ప్రభావతి, టీబీ డిపార్టుమెంట్ సూపర్‌వైజర్ అరుణ, హెల్త్ విజిటర్ అర్జున్ కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ రవి పాల్గొన్నారు.